## రూరల్ పోలీస్ స్టేషన్ కొత్త భవనాన్ని పరిశీలించిన ఎస్పీ



**సాలూరు, డిసెంబర్ 20 ప్రభాతవార్త :** సాలూరు పట్టణ మక్కువరోడ్డులో ఉన్న ఓల్డ్ పోలీస్ క్వాటర్స్ ఆవరణలో నూతనంగా నిర్మించిన రూరల్ పోలీస్‌స్టేషన్ కొత్త భవనాన్ని జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు పరిశీలించారు. మంగళవారం ఉదయం పట్టణానికి చేరుకున్న ఎస్పీ పోలీస్ అధికారులతో కలిసి స్టేషన్ నూతన భవనం దగ్గరకు చేరుకుని పనులు ఎంత వరకు వచ్చాయో అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం తహాశీల్దార్ కార్యాలయం ఆవరణలో ఉన్న రూరల్ పోలీస్ స్టేషన్ త్వరలోనే ఈ నూతన భవనంలోకి మారుతుం దని, సుమారు కోటి 75 లక్షల రూపాయల నిధులతో అధునాతన మోడ్రన్ పోలీస్ స్టేషన్ నూతన భవనం నిర్మాణం పూర్తి అయిన వెంటనే ప్రారంభించేందుకు అధికారులు చూస్తున్నట్లు సమాచారం. రూరల్ సి.ఐ.ధనంజయరావు, పట్టణ సీఐ శ్రీనివాసరావు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రధానం



**రామభద్రపురం, డిసెంబర్ 20 ప్రభాతవార్త :** జనహృదయనేత రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల్లో భాగంగా మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా విద్యార్థులకు కబడ్డీ, లాంగ్ జంప్, హైజంప్, క్రీడ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు చేతులు మీదుగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరులు శంబంగి వేణుగోపాలనాయుడు, ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు,వైస్ ఎంపీపీ బెల్లాన ప్రసాద్, జడ్పీటీసీ ప్రతినిది అప్పికొండ నిర్మల, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రాయలు, పిఏసిఎస్ అధ్యక్షులు కిర్ల చంద్రశేఖర్ వైసీపీ నాయకులు డర్రు పైడ్రాజు, చింతల సింహాచలం,అప్పారావు, చిన్నారావు,ఏకనాథ్, చందు పాల్గొన్నారు.

## టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి : మాజీ ఎమ్మెల్యే కోళ్ల



**శృంగవరపుకోట, డిసెంబర్ 20 ప్రభాతవార్త :** టీడీపీ పార్టీతోనే రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని ఎస్.కోట మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. మంగళవారం మండలంలోని సీతారాంపురం, గోపాలపల్లి గ్రామాలలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం నిర్వహించారు. మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు జి.ఎస్.నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోళ్ల ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఒక్క అవకాశం ఇవ్వండి దోచుకుని వెళ్లి పోతాను అనే నినాదంతో సీఎం జగన్ రాష్ట్రంలో పరిపాలన సాగిస్తున్నారన్నారు. ఒకపక్క సంక్షేమం పేరుతో వైసీపీ ప్రభుత్వం ప్రజలను దోచుకుంటూ మరోపక్క రాష్ట్రాన్ని అప్పులు పాలు చేశారన్నారు. ధనార్జనే ధ్యేయంగా వైసీపీ ప్రభుత్వం పరిపాలన చేస్తోందని రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు నాశనమయ్యాయన్నారు. ఇది ప్రజా సంక్షేమ ప్రభుత్వంగా వైసీపీ పార్టీ గొప్పలుగా చెప్పుకుంటుందని కానీ ఇది అవినీతి, అరాచకాలు,కబ్జాలు ప్రభుత్వ మని ప్రజలు ఎప్పుడో గుర్తించారని రానున్న ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు గట్టిగా బుద్ధి చెబుతారని ఆమె ఆరోపించారు. ఏది ఏమైనా రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో టీడీపీ పార్టీ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని కోళ్ల లలితకుమారి తెలిపారు. ఈ కార్యక్రమం మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న, విశాఖ టీడీపీ పార్లమెంట్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఆర్.చంద్రశేఖర్,మాజీ వైస్ ఎంపీపీ నానిగిరి రమణాజి,బిసి సెల్ ఉపాధ్యక్షుడు కనిసెట్టి ఈశ్వరావు, బిసి మండల అధ్యక్షుడు డి.అచ్చంనాయుడు, పలువురు టిడిపి నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పచ్చని మొక్కలతో ఆహ్లాదకర వాతావరణం



**గజపతినగరం, డిసెంబర్ 20 ప్రభాతవార్త :** పచ్చనిమొక్కలతో ఆహ్లాదకర వాతావరణం ఏర్పడుతుందని స్థానిక ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకల కార్యక్రమ నిర్వహణలో భాగంగా మంగళవారం మంలంలోని పాత శ్రీరంగరాజపురం గ్రామ రహదారికి ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆయన చేపట్టారు. అలాగే గ్రామానికి ప్రాథమికోన్నత పాఠశాల ప్రాంగణంలో కూడా మొక్కలు నాటారు. పాఠశాలలో మౌళిక సదుపాయాలను, మధ్యాహ్నభోజన వంటశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు పెంచడం ద్వారా ఆరోగ్యకర వాతావరణం ఏర్పడుతుందన్నారు. అలాగే వాతావరణ సమతుల్యత దెబ్బతినకుండా ఉంటుందన్నారు. మొక్కలు పెంపకం ఒక సామాజిక ఉద్యమంలా జరగాలన్నారు. మొక్కలు నాటడంతో సరిపోదని, వాటి సంరక్షణ బాధ్యతలను సంబంధిత అధికారులు చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గారతవుడు, ఎఎంసి ఛైర్మన్ వేమలి ముత్యాలనాయుడు, ఎంపిడిఓ కె.కిశోర్‌కుమార్, తహాశీల్దార్ మరడాన అరుణకుమారి, ఉపాది ఎపిఒ రామారావు, గ్రామ సర్పంచ్ గిడిజాల కామునాయుడు, సర్పంచ్ బెల్లాన త్రినాథరావు, ఇజ్జరోతు పైడపునాయుడు, ఉప సర్పంచ్ మండల సురేష్ మాజీ ఎఎంసి ఛైర్మన్ పల్లి సంజీవరావు, పిఎసిఎస్ అధ్యక్షులు కరణం ఆదినారాయణ, కాలంరాజుపేట, సర్పంచ్ గేదెల ఈశ్వరరావు, వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ సామంతుల పైడిరాజు, బూడి వెంకటరావు, గేదెల జగదీష్, సామాజిక అటవీశాఖాధికారి జె.సింధు, ఎఫ్‌ఆర్‌ఒలు జి.అప్పలరాజు, కె.వి.ఎన్.రాజు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు దోహదపడతాయి



**గుర్ల, డిసెంబర్ 20ప్రభాత వార్త :** పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కని నాటాలని ఎంపిపి పొట్నూరు ప్రమీల, జెడ్పీటీసీ శీర అప్పల నాయుడు పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి డిసెంబర్ 21వ తేదీ(నేడు) పుట్టిన రోజు పురస్కరించుకొని మంగళవారం వారు మండల పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలు ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా పాల్గొని మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాల్లోనూ, ప్రభుత్వ కార్యాలయాల, ఖాళీ స్థలాల్లోనూ, పాఠశాల ఆవరణలోని మొక్క నాటాలని పిలుపునిచ్చారు. వృక్షసంపద కాలుష్య నిర్మూల, పర్యావరణ పరిరక్షణకు, మానవజాతికి ఆక్సిజన్ వాయువును అందిస్తూ ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పరిరక్షణకు ప్రారంభించిన మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిరంతరం ఒక ఉద్యమంలా చేపట్టాలన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు పొట్నూరు సన్యాసి నాయుడు, వైస్‌ఎంపిపి తోట తిరుపతిరావు తహసీల్దార్ పద్మావతి, ఎంపిడిఓ కళ్యాణి పాల్గొన్నారు.

## గ్రంథాలయానికి సచివాలయ ఉద్యోగి వితరణ



**బాడంగి, డిసెంబర్ 20 ప్రభాతవార్త :** మండలంలోని పిన్నవలస గ్రామ పంచాయతీ కార్యదర్శి అప్పల నాయుడు బాడంగి గ్రంథాలయానికి స్టడీ ప్లాంక్స్ 10 స్టడీ ప్లాంక్స్‌ను వితరణ చేసారు. ఈ సందర్భంగా అప్పల నాయుడు మట్లా డుతూ గతంలో నేను, నామిత్రులు ఇలా చాలా మంది గ్రంథాలయాలు ఉపయోగించుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కొలువులలో ఉద్యోగాలు సాధించడం జరిగిందని మాకు మార్గదర్శకంగా నిలిచిన గ్రంథాలయాలకు నావంతుగా ఏమైన చేయాలి అనే ఉద్దేశంతో పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగ యువత చదువుటకు అనువుగా ఉండేందుకు బాడంగి గ్రంథాలయం లైబ్రేరియన్ దుర్గా ప్రసాద్ స్టడీ ప్లాంక్స్ అందించడం జరిగిందని అన్నారు. బాడంగి గ్రంథాలయాధికారి ఆర్.దుర్గాప్రసాద్ మాట్లాడుతూ... గ్రంధాలయాలు ఉపయోగించుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వివిధ శాఖలలో ఉద్యోగాలు సాధించడం మాకు చాలా ఆనందంగా ఉందని తెలుపుతూ గ్రంథాలయం ఉపయోగించుకొని బాడంగి గ్రంథాలయం అభివృద్ధికీ తనవంతుగా స్టడీ ప్లాంక్ అందించిన పిన్నవలస గ్రామ పంచాయతీ కార్యదర్శి అప్పల నాయుడుకీ బాడంగి గ్రంథాలయం తరుపున వారికీ మా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలుపుతూ బాడంగి గ్రంథాలయ అభివృద్ధికి అందరూ సహకరించాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం జన్మదినం సందర్భంగా మొక్కలు నాటిన వైసీపీ శ్రేణులు



**పార్వతీపురం, డిసెంబర్ 20, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ 50వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారథ్యంలో పార్వతీపురంలో భారీగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు . నియోజకవర్గంలో భారీ ఎత్తు నిర్వహిస్తున్న పలు సేవా కార్యక్రమాలలో భాగంగా మొదటి రోజున నియోజకవర్గ స్థాయి క్రీడలు, రంగవల్లికలు కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం వరుసగా రెండవ రోజున భారీ స్థాయిలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని సహితం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముందుగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం పుట్టినరోజు సందర్భంగా పలు సేవాకార్యక్రమాలు నిర్వహించడం ఆనందంగా వుందన్నారు. పట్టణంలో భారీగా మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి జూనియర్ కళాశాల రోడ్డు ప్రణంగంలో భారీ స్థాయిలో మొక్కల నాటి కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఇందుపూరు గున్నేశ్వరరావు పాల్గొన్నారు. ముందుగా తమ ప్రియతమ నేత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వైస్ ఛైర్మన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 2024లో మళ్లీ ముఖ్యమంత్రి చేయడం తమ లక్ష్యమని అలాగే మా ఎమ్మెల్యే అలజంగి జోగారావు 2024లో ఎమ్మెల్యే గెలవాలని ప్రజలందరూ కృషి చేయాలని ఎమ్మెల్యే అలజంగి జోగారావు ఆయన ఆశయ సాధనలో నడవడం మన లక్ష్యమన్నారు. బుధవారం రక్తదాన శిబిరంతో పాటు కేక్ కటింగ్ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు అభిమానులు భారీగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు మున్సిపల్ ఛైర్ పర్సన్ ,వైస్ ఛైర్ పర్సన్ కొండపల్లి రుక్మిణి, పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, మున్సిపల్ కమిషనర్ పి రామప్పలనాయుడు, అటవీశాఖ అధికారులు, పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, ఎంపీపీ వైస్ ఎంపీపీ సిద్ధ జగన్నాధ రావు, మండల పార్టీ అధ్యక్షులు, స్థానిక కౌన్సిలర్ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, మండలం పరిధిలో గల వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, నియోజకవర్గ స్థాయి వైసిపి సీనియర్ నాయకులు, స్టేట్ డైరెక్టర్లు, కార్యకర్తలు, నియోజకవర్గ స్థాయి క్రీడాకారులు, అభిమానులు, స్థానిక వైసీపీ కుటుంబీకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రెస్కో మాజీ చైర్మన్ పొన్నాడ మృతి



**గరివిడి, డిసెంబర్ 20 ప్రభాతవార్త :** వైకాపా సీనియర్ నాయకుడు, మాజీ రెస్కోచైర్మన్ పొన్నాడ వెంకటరమణ సోమవారం అర్ధరాత్రి మృతి చెందారు. ఈయన గత కొంతకాలంగా అస్వస్థతకు గురై సోమవారం రాత్రి 11.52 గంటలకు అసువులు బాశారు. అర్తమూరు గ్రామానికి చెందిన పొన్నాడ మూడు దశాబ్దాలుగా రాజకీయాల్లో కొనసాగుతున్నారు. అర్తమూరు సర్పంచ్‌గా, ప్రాదేశిక సభ్యునిగా, చీపురుపల్లి ఆర్ఇసిఎస్ చైర్మన్‌గా సేవలందించారు. పొన్నాడ మృతి చెందడం పట్ల రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. మంగళవారం పొన్నాడ వెంకటరమణ భౌతిక ఖాయానికి పుష్పమాల వేసి నివాళులు అర్పించిన మంత్రి బొత్స ఆయన కుటుంబానికి తన ప్రగాడ సానుభూతి తెలిపారు. కాగా జడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, గరివిడి మండల జడ్పీటీసీ సభ్యుడు వాకాడ శ్రీనివాసరావు, గరివిడి మండల జడ్పీటీసీ సభ్యుడు వాకాడ శ్రీనివాసరావు, బెల్లాన వంశీ, వలిరెడ్డి శ్రీను, ఇప్పిలి అనంత్, మీసాల విశ్వేశ్వరరావు, ముదునూరు జగన్నాథరాజు, కొణిశి కృష్ణంనాయుడు, బూడి శ్రీరాములు నాయుడు, నియోజకవర్గ వైకాపా నాయకులు, కె.వి. సూర్యనారాయణ, రాజు తదితరులు అంత్యక్రియల్లో పాల్గొని, పొన్నాడ మృతికి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన కుటుంబానిక తమ ప్రగాఢ సానుభూమతి తెలిపారు. అలాగే గరివిడి మండల తెలుగుదేశం నాయకులు యజ్జిపురపు సత్యం, జనసేన నాయకుడు జమ్ము ఆదినారాయణ, పలు పక్షాల నాయకులు, అభిమానులు పొన్నాడ మృతికి సంతాపం తెలిపారు.

## మదనాపురం సచివాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



**గంట్యాడ, డిసెంబర్ 20 ప్రభాతవార్త :** మండలంలోని మదనాపురం గ్రామ సచివాలయాన్ని కలెక్టర్ ఏ సూర్యకుమారి మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె రికార్డులను పరిశీలించారు. 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరికి ఓటు కల్పించాలని అన్నారు. వాటర్ సవరణ ప్రక్రియను ఓటు నమోదు పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఎప్పటికప్పుడు ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, ఏమైనా సమస్యలుంటే సంబంధత అధికారులతో సంప్రదించి ఎప్పటికప్పుడు సమస్య పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి తహాశీల్దార్ స్వర్ణ కుమార్, ఎంపీడీవో భానోజీరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రబాబునాయుడుకు ఘనస్వాగతం పలకాలి

**– చెత్తపాలనతో ప్రజలు విసిగెత్తిపోయారు – తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి బుద్దావెంకన్న**



**బొబ్బిలి, డిసెంబర్ 20 ప్రభాతవార్త :** 22. 23.24 తేదీలలో ఇదేమి ఖర్మ కార్యక్రమంలో బాగంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అద్యక్షుడు రాష్ట్ర ప్రతిపక్ష నాయకులు నారాచంద్రబాబునాయుడు రోడ్డు షో, బహిరంగ సమావేశానికి ప్రజలు, కార్యకర్తలు తరలివచ్చి జయప్రదం చేయాలని తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ బుద్దా వెంకన్న విజ్ఞప్తిచేసారు. మంగళవారం సమావేశ స్థలాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు జిల్లా ప్రజలకు క్షమాపన చెప్పిరావాలన్న జిల్లా పరిషత్ చైర్మన్ వ్యాఖ్యలను ఖండించారు. చిన్న శ్రీను, బొత్స సత్యనారాయణ, వైఎస్ జగన్‌మోహారెడ్డి అప్పడు ఎంత సంపాదన ఉంది, ఇప్పుడు ఎంత సంపాదన ఉందో ముందు బహిరంగ సమావేశంలో చెప్పాగలరా అని ఎదురు ప్రశ్నవేసారు. రాష్ట్రంలో పోలీసులు ఆత్మ విమర్శ ఉద్యోగం చేస్తున్నారు. ప్రతీ ఉద్యోగి విసుగు చెందుతున్నారన్నారు. జగన్ మోహనరెడ్డి పాలన అంతా గోతులమైయమే అన్నారు. పాదయాత్రలో చెపేది ఏమాని విమర్శించారు. ఏ కుటుంబం కూడా బ్రతకడం కష్టంగా ఉందన్నారు. మళ్ళీ ప్రజలు చంద్రబాబు పాలన కోసం ఎదురు చూస్తున్నారు. బొబ్బిలి పర్యటన రాష్ట్ర చరిత్రలో కను విప్పు కావాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రం అప్పలతో చిన్నాభిన్నం అయింది అన్నారు.చెత్తపాలన తో ముఖ్యమంత్రి వైఎస జగన్ రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నారని అన్నారు. పాలన చేతకాని ముఖ్యమంత్రి అన్నారు. బొబ్బిలి రాజులకు వెలకట్టలేమని అన్నారు. వారికి కమీషన్లుఅక్కరలేదు. అలాంటివారిని మీరుగెలిపించుకొవాలని అన్నారు. అవినతీ అసమర్ధపాలన చేస్తున్నది మీప్రభుత్వంఅని అన్నారు. బొబ్బిలిప్రజలు తెలుగుదేశంపార్టీకి ఎనలేని గుర్తింపుతెచ్చే పార్టీగా జరగబోవు సమావేశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఆర్‌విఎస్ సుజయ్‌కృష్ణరంగారావు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆర్‌విఎనకెకె రంగారావు (బేబినాయన) సాలూరు మాజీ తెలుగుదేశం నాయకులు బంజుదేవ్, చింతరామకృష్ణ ఇతర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సంధ్యారాణికి బ్రహ్మరథం పట్టిన ప్రజలు



**పాచిపెంట, డిసెంబర్ 20 ప్రభాతవార్త :** మండలంలో మోసూరు పంచాయతీలో గల డెంకాడ వలస సురగడవలస మోసూరు గ్రామాల్లో దేశం పార్టీ అరుకు పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జి గుమ్మిడి సంధ్యారాణికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మంగళవారం బాదుడే బాదుడే కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా మోసూరు పంచాయతీ లో గ్రామాలను సందర్శించారు. వైయస్సార్ ప్రభుత్వంలో నిత్యవసర సరుకులు అధిక ధరలు ధరలు పెంచడం వలన సామాన్యులకు నష్టం వాటిలిందని, గిరిజనులకు రాయితీలు ట్రై కార్ రుణాలు ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైందని ఆమె అన్నారు. వైయస్ఆర్ ప్రభుత్వంలో ప్రజలను తప్పుదోవ పట్టించి ఎన్నికల ముందు ఇచ్చిన నిరుద్యోగులకు ఉద్యోగ కల్పంలో ప్రభుత్వం విఫలం అయిందని సంధ్యారాణి విమర్శించారు. వైయస్సార్ ప్రభుత్వం వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధిచెబుతారన్నారు. రాష్ట్రంలో వైయస్సార్ కార్యకర్తలు కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని, వాస్తవాలను అడిగిన వారిపై తప్పుడు కేసులు నమోదు చేసి ఇబ్బందులు గూర్చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలు ప్రతి విషయాన్ని గమనిస్తున్నారని, మరలా దేశం పార్టీకి మంచి రోజులు వస్తున్నాయన్నారు. ప్రజలు గ్రామ గ్రామాల్లో తెలుగుదేశం పార్టీని ఆదరిస్తున్నారని, పార్టీకి మంచి ఆదరణ లభిస్తుందని సంధ్యారాణి ఆనందంవ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అరుకు పార్లమెంటరీ బీసీ సెల్ కార్యదర్శి ముఖి సూర్యనారాయణ మండల దేశం పార్టీ ఉపాధ్యక్షుడు కోరుపల్లి సురేష్, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి జి యుగంధర్ మండల తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు కనక పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
25 Glorious years
వార్త
బుధవారం, 21 డిసెంబర్ 2022

## జగన్‌లా కేంద్రం కూడా ఆలోచిస్తే...

**– మాజీ కేంద్రమంత్రి అశోక్ గజపతిరాజు**



**విజయనగరం (ప్రభాత వార్త) :** రాజధానిని మూడు ముక్కలు చేసి వికేంద్రీకరణ అని అంటున్నారని, కేంద్ర ప్రభుత్వం కూడా ఇదే లాజిక్‌లో వెళ్లి కేంద్ర రాజధానిని కూడా వేరే వేరే ప్రదేశాల్లో పెడితే ఎలా ఉంటుందని అశోక్ ప్రశ్నించారు. ఈ మేరకు పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అశోక్ గజపతిరాజు మాట్లాడుతూ.. అసలు వికేంద్రీకరణ అంటే ఏమిటని నిలదీశారు. రాజధాని కోసం కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. ఒక రాజధానిగా ఉన్నా అధికారులు దొరకడం లేదని, మూడు రాజధానులు చేస్తే ప్రజలు ఎక్కడికి వెళ్ళాలని ప్రశ్నించారు. భోగాపురం విమానాశ్రయానికి మళ్లీ శంకుస్థాపన చేయడం విడ్డూరంగా ఉందని అశోక్ గజపతిరాజు అన్నారు. భోగాపురం విమానాశ్రయానికి గత టీడీపీ ప్రభుత్వంలో భూసేకరణ చేసి శంకుస్థాపన కూడా చేశామని.. మళ్లీ ఇప్పుడు శంకుస్థాపన అంటే అర్థమే లేదన్నారు. రాష్ట్రంలో సర్పంచ్‌లకు అసలు విలువే లేకుండా పోయిందని అశోక్ గజపతిరాజు ఆవేదన వ్యక్తం చేశారు. ఇక, విజయనగరం జిల్లా పర్యటనకు టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు రావడం ఆనందంగా ఉందన్నారు. జిల్లాలో ఉన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్తామని.. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. రాజ్యాంగం మీద ప్రమాణం చేసి అధికారాన్ని చేపట్టారు కాబట్టి ఆ రాజ్యాంగాన్ని అపహాస్యం చేయొద్దని వైసీపీ నేతలను ఉద్దేశించి అశోక్ వ్యాఖ్యానించారు. వైసీపీ ప్రభుత్వం భాష గురించి మాట్లాడడం గమ్మత్తుగా ఉందని అశోక్ వ్యాఖ్యానించారు. సరైన భాషను ఉపయోగించాలని వైసీపీ వాళ్ళే చెప్పున్నారని, కానీ వాళ్ళు ఎలా మాట్లాడుతున్నారో మీడియాలో ప్రతిరోజు చూస్తున్నామన్నారు. భాష దరిద్రమా...భావ దరిద్రమా అనేది వైసీపీ నేతలు ఆలోచన చేయాలని సూచించారు. సీనియర్ నేత బుద్ధా వెంకన్న మాట్లాడుతూ పొత్తులు ఉండాలా.. వద్దా.. అన్నది వైసీపీ నిర్ణయిస్తుందా అని మండిపడ్డారు. దిగజారుడు మాటలకు వైసీపీ కేంద్ర బిందువుగా మారిందన్నారు. విమానాశ్రయ నిర్మాణానికి సంబంధించి అన్ని విభాగాలను సర్వనాశనం చేస్తున్నారన్నారు. జిల్లాలో మూడు రోజుల చంద్రబాబు పర్యటనకు జనం నీరాజనాలు పట్టడానికి సిద్ధమవుతున్నారన్నారు. వైసీపీ పాలన చూస్తు ఇదేమి ఖర్మ అని ప్రజలు తలలు పట్టుకుంటున్నారని బుద్ధా వెంకన్న పేర్కొన్నారు.

## జగనన్న ప్రీమియర్ లీగ్ విజేతగా పూల్‌బాగ్ పైరేట్స్

**– రన్నర్‌గా నిలిచిన పవర్ తండర్స్**



**విజయనగరం (ప్రభాత వార్త) :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకల్లో భాగంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అవనాపు విక్రమ్, డిసిఎంఎస్ ఛైర్‌పర్సన్ డాక్టర్ అవనాపు భావన దంపతుల ఆధ్వర్యంలో హోరాహోరీగా సాగిన ఉత్కంఠభరిత పోటీలో పూల్‌బాగ్ పైరేట్స్ జగనన్న ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ట్రోఫీని సొంతం చేసుకున్నారు. మంగళవారం స్థానిక అయోధ్య మైదానంలో జరిగిన ఫైనల్స్‌లో పవర్ తండర్స్, పూల్‌బాగ్ పైరేట్స్ తలపడగా మొదటి బ్యాటింగ్ చేసిన పూల్‌బాగ్ పైరేట్స్ నిర్ణీత 12 ఓవర్లలో 88 పరుగులు సాధించారు. 89 పరుగుల విజయ లక్ష్యంతో బరిలో దిగిన పవర్ తండర్స్ 67 పరుగులకే ఆల్ అవుట్ అయి 21 పరుగులు తేడాతో ఓటమి చవిచూశారు. బౌలింగ్, బ్యాటింగ్‌లో అద్భుత ప్రతిభ కనబరిచి, నాలుగు వికెట్లు తీసిన పూల్‌బాగ్ పైరేట్స్ ఆల్ రౌండర్ పవన్ మ్యాన్ అఫ్ ది మ్యాచ్ అవార్డు గెలుచుకున్నారు. ఉదయం జరిగిన మొదటి సెమీఫైనల్‌లో బీసీ స్నాచర్స్, పవర్ తండర్స్ తలపడగా పవర్ తండర్స్ 10 వికెట్ల తేడాతో విజయం సాధించి ఫైనల్స్‌కు చేరుకున్నారు. రెండో సెమీఫైనల్‌లో పూల్‌బాగ్ పైరేట్స్, అంబేద్కర్ లెవెన్స్ తలపడగా మొదటి బ్యాటింగ్ చేసి 95 పరుగులు చేయగా అంబేద్కర్ లెవెన్స్ నిర్ణీత ఓవర్‌లో 95 పరుగులు చేయడంతో మ్యాచ్‌టైగా ముగిసింది. సూపర్ ఓవర్‌లో పోటీపడ్డాయి. మొదటి బ్యాటింగ్ చేసిన పూల్‌బాగ్ పైరేట్స్ 14 పరుగులు చేయగా అంబేద్కర్ లెవెల్స్ఐదు పరుగులకు రెండు వికెట్లు కోల్పోయింది. దీంతో పూల్‌బాగ్ పైరేట్స్ ఫైనల్స్‌కు చేరుకుంది.

## గ్రామాల అభివృద్ధికి జనసేన కృషి

**– పార్టీ నియోజకవర్గ నాయకురాలు లోకం మాధవి**



**నెల్లిమర్ల, డిసెంబరు 20 ప్రభాతవార్త :** గ్రామాల అభివృద్ధికి, ప్రజల శ్రేయస్సుకు జనసేన పార్టీ ఎల్లపుడూ ముందుంటుందని ఆ పార్టీ నియోజక వర్గ నాయకురాలు లోకం మాధవి అన్నారు. మండలంలోని ఆల్తిపాలెం గ్రామంలో ఆమె మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడారు. గ్రామ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో నిర్మించతలపెట్టిన రామాలయానికి తనవంతుగా వంద బస్తాల సిమెంటుతో పాటు లారీ ఇసుక, ఒక లారీ మెటల్ చిప్స్ అందజేస్తానని అందరి ముందు ప్రకటించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని కార్యక్రమాలకు తమ సహాయం, భాగస్వామ్యం తప్పకుండా ఉంటుందన్నారు. ప్రజల శ్రేయస్సు కోసం తమ పార్టీ పూర్తి స్థాయిలో కృషి చేస్తుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామానికి చెందిన జనసేన నాయకుడు కరుమజ్జి గోవింద్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జగనన్నకు మహిళలు జేజేలు పలుకుతున్నారు

**– డిప్యూటీ సీఎం రాజన్నదొర**



**సాలూరు, డిసెంబర్ 20 ప్రభాతవార్త :** వైయస్సార్ ప్రభుత్వంలో తమకు అన్ని సంక్షేమ పథకాలు అందుతున్నాయని మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి అవ్వాలని 14వ వార్డులో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మహిళలు జై జగనన్న జై జగనన్న అంటూ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ డిప్యూటీ సీఎం రాజన్నదొరకు కృతజ్ఞతలు తెలియజేశారు. మంగళవారం వార్డు కౌన్సిలర్ పాలవలస మధుసూధనరావు ఆధ్వర్యంలో గడపగడపకు కార్యక్రమంలో నిర్వహించగా ఉప ముఖ్యమంత్రి రాజన్నదొర పాల్గొన్నారు. ఆయన ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయో లేవో ఆరా తీశారు. మహిళలతో ఆప్యాయతగా మాట్లాడుతూ ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయాలని కోరారు. సమస్యలు తెలుసుకొని సంబంధిత అధికారులకు వెంటనే పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. పేదల సంక్షేమమే పరమావధిగా ప్రభుత్వం పని చేస్తుందని, సీఎం జగన్మోహన్ రెడ్డిని, తనను ఆశీర్వదించాలని కోరారు. మున్సిపల్ కమీషనర్ శంకరరావు వైస్ చైర్మన్లు జర్జాపు దీప్తి, వంగపండు అప్పలనాయుడు, రాపాక మాధవరావు, గిరి రఘు, వెంకటరమణ, లక్ష్మణ, పిరిడి రామకృష్ణ, పట్టణ మహిళ అధ్యక్షురాలు రాంబాయి పాల్గొన్నారు.

# ఇదేం చిల్లర పని అన్నయ్యా?



- జెపిఎల్‌కు స్థానిక పెద్ద అడ్డంకి ..
- వస్తున్న ఎమ్మెల్సీలను ఆపేసిన వైనం...

**విజయనగరం (ప్రభాత వార్త) :**

పిదపకాలం పిదప బుద్ధులు... ఈ సామెత ఇలాంటి నాయకులను, ఇలాంటి వ్యక్తిత్వాలను చూశాకే పుట్టించారేమోనన్న సందేహాలు వస్తున్నాయి. ఎవరైనా లీడర్ ఎదిగే కొద్దీ ఒదిగి ఉండాలి.. గెలవడం అంటే ఓట్లు గెలవడం కాదు.. ప్రజల మనస్సులు గెలవాలి. అబ్బా.. ఎంత హుందాగా ఉన్నాడు...ఎంత ఉన్నతంగా ఆలోచించాడు అని అందరూ అనుకునేలా ఉండాలి... కానీ అంతటి ఔన్నత్యం అందరికీ సాధ్యం కాదు...అది వారి వ్యక్తిత్వాలను బట్టి ఉంటుంది. ఇంతటి ఉపోద్ఘాతం ఎందుకూ అంటారా.. ముఖ్యమంత్రి వైస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా విజయనగరంలో భారీ ఎత్తున యాభై టీములతో డీసీఎంఎస్ ఛైర్మన్ అవనాపు భావన, విక్రమ్‌ల ఆధ్వర్యంలో జగనన్న ప్రీమియర్ లీగ్(జేపీఎల్) పేరిట భారీ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. దాదాపు యాభై టీములు, 600 మంది ఆటగాళ్లతో పదిరోజులపాటు ఘనంగా నిర్వహించిన ఈ టోర్నమెంట్ ఆనందాన్ని నిర్వాహకులకు దక్కకుండా ఉండేందుకు విజయనగరం అన్నయ్య శతథా ప్రయత్నించారు. వారి సంతోషంపై నీళ్లు చల్లేందుకు బాగానే కష్టపడ్డారు. విజేత జట్టుకు రూ.50,000, రన్నరప్ టీముకు రూ.25 వేలు ప్రయిజ్ మనీతోబాటు భారీ ఖర్చుతో నిర్వహించిన ఈ టోర్నమెంటు ప్రారంభానికి ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, జడ్పీ ఛైర్మన్ చిన్న శ్రీను తదితరులు హాజరయ్యారు. అయితే విజయనగరం అన్నయ్య మాత్రం హాజరు కాలేదు. సోమవారం జరిగిన ముగింపు కార్యక్రమానికి, బహుమతుల అందజేత కార్యక్రమానికి కూడా రావాలని భావన, విక్రమ్ పలువురు నాయకులకు ఫోన్లు చేసి మరీ ఆహ్వానించారు. అయితే వద్దామనుకున్న పలువురు ఎమ్మెల్సీలను అన్నయ్య అడ్డుకున్నట్లు తెలిసింది. విశాఖ జిల్లాకు చెందిన ఓ ఎమ్మెల్సీ, విజయనగరానికి చెందిన మరో ఎమ్మెల్సీ విజయనగరం వరకూ వచ్చాక కూడా అన్నయ్య ఫోన్ చేసి వెనక్కు వెళ్లిపోవాలని సూచించారట... ఆయన రాకపోతే లేదు. వస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులకు ఫోన్లు చేసిమరీ ఆపించడం ఎంత చిల్లర తనమో అని క్రీడాకారులు విమర్శిస్తున్నారు. పోనీ అదేమైనా విక్రమ్ సొంత కార్యక్రమమా అంటే అదీ కాదు. పార్టీ కోసం, జగన్ మీదున్న అభిమానంతో అంత ఖర్చు పెట్టి ఇలాంటి పెద్ద కార్యక్రమం చేస్తే చేతనైతే అభినందించాలి... అంతటి గొప్పమనసు లేనపుడు దూరంగా ఉండాలి కానీ వస్తామనుకున్న ఎమ్మెల్సీలను కూడా ఫోన్లు చేసిమరీ ఆపించడం అన్నయ్య స్థాయిని దిగజార్చిందని కార్యకర్తలే అంటున్నారు. దీంతోబాటు క్రీడాకారులకు హెల్త్ కార్డులు ఇస్తామని, వాటిని ఉపయోగించి క్రీడాకారులు, వారి కుటుంబీకులు తగ్గింపు రేట్లతో మెడికల్ టెస్టులు చేయించుకోవచ్చని కార్యక్రమానికి హాజరైన ఎన్నారై ఆస్పత్రి మేనేజిమెంట్ ప్రకటించింది.. అయితే దీనిమీద కూడా అన్నయ్య గుస్సా అయ్యాడట. అసలు యాభై వార్డుల నుంచి ఎవరెవరు ఈ క్రికెట్ మ్యాచ్‌లో పాల్గొన్నారు. ఎవరెవరు హెల్త్ కార్డులు తీసుకుంటారన్నది లిష్టు తీయించి ఇప్పటికే పార్టీ కార్యకర్తలు, వార్డు స్థాయి నాయకులతో సదరు ఆటగాళ్లకు వార్నింగులు కూడా వెళ్లాయట. అంటే నగరంలో ఎవరైనా ఏమైనా చేయాలన్నా తన కనుసన్నల్లోనే జరగాలని, నిత్యం... ఎన్నటికీ ఇలాగే సాగుతుందన్న భ్రమలో ఆయన ఉన్నారా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఏంటిది అన్నయ్యా... తాతవయ్యావు.. నేతవు మాత్రం కాలేకపోతున్నావు అని యూత్ వెక్కిరిస్తున్నారు. ఓ ఉన్నత స్థాయిలో ఉంటూ ఇలాంటి పిల్లగాళ్ల ఆటలతో మీరు ఆటలాడడం ఏమిటీ అంటూ విమర్శలు వస్తున్నాయి. పోనీ పట్టణం మొత్తం ఆయనకు ఏమైనా గుత్తకు ఇచ్చారా? నగరంలోని జనమంతా ఆయన తాబేదారులా? ఇప్పుడున్న పదవి శాశ్వతమా? రేపెల్లుండి ఎన్నికలు వస్తే ఇప్పటికే పీకలవరకూ వ్యతిరేకత మూటగట్టుకున్న మీరు గట్టెక్కగలరా? సొంత పార్టీవారిమీద ప్రతాపం చూపించి ఏం బావుకుందామని అన్నయ్యా అంటూ కార్యకర్తలు విమర్శిస్తున్నారు. రోజులెప్పుడూ ఇలాగే ఉంటాయా.. బళ్లూ ఓడలూ అవడం మనం చూళ్లేదా... ఇలా మిడిసిపడిన ఎంతమందికి కాలం సమాధానం చెప్పలేదు? చూస్తూనే ఉంటాం కదా అని జనం అనుకుంటున్నారు.


## కోడిపందాలపై పోలీసుల కొరడా..



**విజయనగరం క్రైం, డిసెంబర్ 20 ప్రభాత వార్త :**

కోడి పందాలపై కొరడా ఝులిపించడంతో పాటు బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే కేసులు నమోదు చేస్తామని పోలీసులు హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఎం.దీపిక ఆదేశాలతో పోలీసు అధికారులు, సిబ్బంది మద్యం, ఇసుక, గంజాయి, పశువులు అక్రమ రవాణా, కోడి పందాలు, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి, కేసులు నమోదు చేశారు. పోలీసులు, సెబ్ అధికారులు దాడులు నిర్వహించి, 3 కేసులు నమోదు చేసి, 3గురిని అరెస్టు చేసి, 5.04 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నారు. డెంకాడ పోలీసు స్టేషన్ పరిధిలో కోడి పందాలు ఆడుతున్న వారిపై పోలీసులు దాడి చేసి, ముగ్గురిని అదుపులోకి తీసుకొని, ఒక కోడిపుంజు, రూ.4,300 నగదు స్వాధీనం చేసుకున్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజాశాంతికి భంగం కలిగించిన వారిపై జిల్లాలో 39 కేసులు నమోదు చేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై 23 కేసులు నమోదు చేశారు. ఎం.వి.నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 825 కేసులు నమోదు చేసి, ఈచలానాగా రూ. 2,23,360లను విధించారు.

## రాష్ట్రస్థాయి ఆట పోటీలకు శ్రీరాంనగర్ విద్యార్థులు



**గరివిడి, డిసెంబర్ 20 ప్రభాతవార్త :**

శ్రీరాంనగర్ శ్రీరాంజూనియర్ కళాశాలకు చెందిన ఏడుగురు విద్యార్థినీ, విద్యార్థులు రాష్ట్ర స్థాయి అండర్ -19 స్కూల్ గేమ్స్‌కి ఎంపిక య్యారు. వాలీబాల్ పోటీలకు ఎం.భవాని, గణేష్, కూర్మారావు, అబిలు ఎంపిక కాగా, త్రోబాల్ పోటీలకు రామకృష్ణ, శైలజ, రాములమ్మలు ఎంపికయ్యారు. జిల్లాస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన తమ కళాశాల విద్యార్థులు జాతీయ పోటీలకు ఎంపికవ్వాలని కళాశాల కార్యదర్శి టి.కమలాకరరావు, ప్రిన్సిపాల్ ఎం.బాస్కరరావు, టీం మేనేజర్ శ్రీనివాసరావు, అడ్వైజర్ బి.రవిలు ఆకాంక్షించారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినీ, విద్యార్థులకు వారు అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. వాలీబాల్, త్రోబాల్, ఆటల్లో మేటిగా విద్యార్థులు నిలవాలని, కళాశాలకు కీర్తి తేవాలని యాజమాన్యం ఆకాంక్షించారు.

## విద్యుత్ పొదుపు భవితకు మదుపు : ఎస్ఈ పి.నాగేశ్వరరావు



**విజయనగరం రూరల్, డిసెంబర్ 20 ప్రభాత వార్త :**

విద్యుత్ పొదుపు భవిష్యత్తు అవసరాలకు ఓ వరమని ఈపుడీసీఎల్ పర్యవేక్ష ఇంజనీరు పి.నాగేశ్వరరావు అన్నారు. విద్యుతు ఆదాను ప్రతీ ఒక్కరూ అనుసరించాలని కోరారు. ఈ నెల 14 నుంచి ప్రారంభమైన విద్యుత్ పొదుపు వారోత్సవాలు మంగళవారంతో ముగిశాయి. వారం రోజులు పాటు విద్యుత్ పొదుపు చేయడం వల్ల ఉపయోగాలు, భవిష్యత్ అవసరాల గురించి వారోత్సవాల్లో భాగంగా ప్రదర్శనల ద్వారా, వ్యాసరచన, వ్రకృత్వా పోటీలు, సెమినార్లు నిర్వహించి విద్యుత్ పొదుపు వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలు, విద్యార్థులకు వివరించారు. ముగింపు కార్యక్రమంలో ఎస్ఈ పి.నాగేశ్వర రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. విద్యుత్ పొదుపు జీవితంలో ఒక భాగంగా ఉండాలని, నేడు విద్యుత్ పొదుపు చేయడం వలన పర్యావరణాన్ని కాపాడటమే కాకుండా, భవిష్యత్ తరాలకు మంచి భవిష్యత్ ఇచ్చినట్లు అవుతుందని పేర్కొన్నారు. అనంతరం వివిధ పాఠశాలల్లో నిర్వహించినపోటీల్లో విజేతలకు ఎస్ఈ పి.నాగేశ్వరరావు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఈఈ నాగిరెడ్డి కృష్ణమూర్తి, విద్యుత్ శాఖ డీఈలు, ఏడీఈలు, ఏఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

## తెట్టంగి ఆర్‌బికెను పరిశీలించిన పిఓ



**వీరఘట్టం, డిసెంబర్ 20 ప్రభాతవార్త :**

వీరఘట్టం మండలంలోని తెట్టంగి గ్రామంలో రైతు భరోసా కేంద్రాన్ని ఐటిడిఎ పిఓ బి.నవ్య పరిశీలించారు. ఈ సందర్భంగా పిఓ మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనోగులు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. రైతుల వద్దకు వెళ్లి ధాన్యం కొనుగోలు చేయాలని సూచించారు. సిబ్బంది ఎల్లప్పుడు రైతులకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా రైతు భరోసా కేంద్రం రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో పిఎఓ హరికృష్ణ, ఇతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు జిల్లాకు వచ్చే ముందు

## జిల్లా ప్రజలకు క్షమాపణ చెప్పాలి

– జడ్పీ ఛైర్మన్ మజ్జిశ్రీనివాసరావు




**విజయనగరం (ప్రభాత వార్త) :**

చంద్రబాబు జిల్లాకు వచ్చే ముందు జిల్లా ప్రజలకు క్షమాపణ చెప్పి రావాలని జడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. జడ్పీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు జిల్లా ప్రజలను అన్నివిధాలా మోసం చేశారని ఆరోపించారు. ఎన్నికల కోసం చంద్రబాబు జీఓలు ఇచ్చి నిర్మాణాలు జరపకుండా ప్రజలను మోసం చేశారన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజ్, గురజాడ యూనివర్శిటీ, ఎయిర్ పోర్ట్ నిర్మాణాల్లో ఎన్నికల ముందు మోసపూరిత జీవో లకే పరిమిత అయ్యారని విమర్శించారు. విమానయాన శాఖ మంత్రిగా అశోక్ గజపతి ఉండి కూడా ఎయిర్ పోర్ట్‌కు ఒక్క పర్మిషన్ కూడా ఎందుకు తీసుకురాలేదన్నారు. జిల్లాలో సాగునీటి రంగానికి కూడా చంద్రబాబు తీవ్ర నష్టం చేశారన్నారని ఆరోపించారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో చంద్రబాబు మరొకసారి ప్రజల్లోకి వెళ్లి మోసం చేయబోతున్నారని, చంద్రబాబు మోసాలను ప్రజలు గమనించాలన్నారు.

## జగన్ జన్మదిన వేడుకలకు భారీ సన్నాహాలు



**గజపతినగరం, డిసెంబర్ 20 ప్రభాతవార్త :**

తమ అధినేత, ముఖ్యమంత్రి జగన్మోహన రెడ్డి 50వ జన్మదిన వేడుకలు గజపతినగరంలో భారీ చేపట్టేందుకు సన్నాహాలు చేస్తన్నామని స్థానిక ఎమ్మెల్యే అప్పలనర్సయ్య అన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ యాభై వసంతంలోకి అడుగిడుతున్న జగన్‌కి ఆ భగవంతుని ఆశీస్సులు సంపూర్ణంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ నెల 21న పార్టీ కార్యాలయంలో బారీ కేక్ కటింగ్ అనంతరం రక్తదాన శిబిరం చేపట్టనున్నట్లు తెలిపారు. అలాగే ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు కార్యక్రమం చేపట్టనున్నామనాఁడ. ఈ సంబరాలలో నిరయోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై, వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ గార తవుడు, ఎఎంసి ఛైర్మన్ వేమలి ముత్యాలనాయుడు, మండల పార్టీ అద్యక్షులు బూడి వెంకటరావు, వైకాపా నాయకులు బెల్లాన త్రినాథరావు, సామంతుల పైడిరాజు, మండల సురేష్, కరణం ఆదినారాయణ పాల్గొన్నారు.

## పాడి రైతులకు గడ్డి విత్తనాలు పంపిణీ చేయాలి



**గంట్యాడ, డిసెంబర్ 20 ప్రభాతవార్త :**

పార్టీ రైతులకు రైతు భరోసా కేంద్రాల ద్వారా గడ్డి విత్తనాలు పంపిణీ చేయడం జరుగుతుందని సంయుక్త సంచాలకులు పశుసంవర్ధక శాఖ వై.వి.రమణ అన్నారు. మండల కేంద్రమైన గంట్యాడలో గల వైద్యశాలను మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టి ఎమ్ ఆర్ పశువుల దాన రాయితీపై అందించాలని, నాలుగు నుండి ఎనిమిది నెలల వయసుగల ఆడ పెయ్య లకు బ్రూ సెల్లోసిస్ సతశాతం టీకాలు వేయించాలని లంపి స్కిన్ వ్యాధి రాకుండా అన్ని పశువులకు టీకాలు కార్యక్రమం చేపట్టాలని కోళ్లలో వచ్చే కొక్కర వ్యాధి రాకుండా ప్రతి గ్రామంలో కోళ్లకు టీకాలు వేసే కార్యక్రమం జరుగుతుందని ఆయన తెలిపారు.

## వైసీపీతోనే సంక్షేమ పాలన సాధ్యం

ఎమ్మెల్సీ డాక్టర్ సురేష్‌బాబు



**నెల్లిమర్ల, డిసెంబరు 20 ప్రభాతవార్త :**

వైసిపి ప్రభుత్వంతోనే రాష్ట్రంలో సంక్షేమ పాలన సాధ్యమని ఎంఎల్‌సి డాక్టర్ పివివి సూర్యనారాయణరాజు (సురేష్‌బాబు) అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి 50వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని సతివాడ గ్రామంలో వైసిపి ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి సురేష్‌బాబు మాట్లాడుతూ సిఎం జగన్మోహనరెడ్డి గతంలో నిర్వహించిన పాదయాత్ర సమయంలో రాష్ట్ర ప్రజల సమస్యలను తెలుసుకుని నవ రత్నాలను ప్రణాళికంగా అమలుచేస్తున్నారని అన్నారు. ఇచ్చిన హామీల్లో 95 శాతం పూర్తిచేసిన ఘనత సిఎం జగన్‌దేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అంబళ్ల సుధారాణి, దక్షిణ మధ్య రైల్వే సలహా మండలి సభ్యుడు అంబళ్ల శ్రీరాములునాయుడు,జెడ్‌పిటిసి గదల సన్యాసినాయుడు, వైస్ ఎంపీపీ సారికి వైకుంఠంనాయుడు, మొయిద పిఎసిఎస్ ఛైర్మన్ అట్టాడ కనకారావు, సతివాడ సర్పంచ్ రేవళ్ల శ్రీనివాసరావు, ఎంపీటీసీ రెడ్డి సత్యనారాయణ, జరజాపుపేట నాయకుడు తుమ్ము వెంకటరమణ, తమ్మాపురం సర్పంచ్ పప్పల భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా క్రీడా పోటీలు



**సీతంపేట, డిసెంబర్ 20 ప్రభాతవార్త :**


రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పెద్దూరులో క్రీడాపోటీలను నిర్వహించారు.మంగళవారం పెద్దూరు గ్రామంలో ఏర్పాటు చేసిన వాలీబాల్ క్రీడాపోటీలను పాలకొండ ఎమ్మెల్యే వి కళావతి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మండల ఎంపిపి బిడ్డిక ఆదినారాయణ, పెద్దూరు,పెదరామ పంచాయతీల సర్పంచ్‌లు తిరుపతిరావు,వైసిపి నాయకులు,క్రీడకారులు పాల్గొన్నారు.

## రేపు కత్తుల కవిటిలో ఉచిత వైద్య శిబిరం

**వీరఘట్టం, డిసెంబర్ 20 ప్రభాతవార్త :**

మండలంలోని కత్తులకవిటి గ్రామంలో ఈ నెల 22వ తేదీ ఉదయం 9 నుంచి 2 గంటల వరకు ఉచిత వైద్య సేవా శిబిరాన్ని నిర్వహించనున్నట్లు శ్రీసత్యసాయిసేవాసమితి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రోచెస్టర్ అమెరికాకు చెందిన ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ ద్వారపురెడ్డి కృష్ణమోహన్ ఆయన సతీమణి సంధ్యారాణి ఆధ్వర్యంలో ఈ వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. నిపుణులైన వైద్యులచే ఉచిత రక్త పరీక్షలు, ఇసిజి, ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అలాగే ఈ కార్యక్రమంతో పాటు మహా నారాయణసేవ, మహానగర సంకీర్తన కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ సదవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవల్సిందిగా వారు కోరారు.

## రైస్‌మిల్లర్ల దోపిడిని అరికట్టాలి



**పాలకొండ, డిసెంబర్ 20 ప్రభాతవార్త :**

జంబ్లింగ్ విధానం రైతుల పాలిట శాపంగా మారిందని,రైతు మిల్లర్ల దోపిడిని అరికట్టాలని ఏపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి బుడితి అప్పలనాయుడు కోరారు. మంగళవారం రైతు మిల్లర్ల దోపిడిని అరికట్టాలని పాలకొండ సబ్ కలెక్టర్ నూరల్ కమర్‌కు విన్నవించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు జంబ్లింగ్ విధానం వలన ప్రభుత్వం ఇస్తున్న రవాణా చార్జీకి మించి రైతు టన్ను ధాన్యం వద్ద సుమారు రూ.600వరకు రవాణా చార్జీ అదనంగా చెల్లించాల్సి వస్తుందన్నారు. ఈ విధానం రైతులకు భారంగా ఉందని పేర్కొన్నారు.దీంతో పాటు ధాన్యం అన్‌లోడింగ్ చార్జీ హమాలీలకు బస్తాకు పదిరూపాయలు ఇస్తే గాని దించకపోవడం రైతులు అదనపు భారం అవుతుందని అన్నారు.మిల్లర్లకు రైతుకు ఎటువంటి సంబంధం లేదని అధికారులు చెబుతుంటే ఆచరణలో మాత్రం ఎట్టి పరిస్థితుల్లో అదనంగా ధాన్యం లేక సమాంతరంగా డబ్బులు రైతు చెల్లించకపోతే కుదరదని తెగేసి చెబుతున్నారన్నారు.సబ్ కలెక్టర్‌ను కలిసిన వారిలో రైతు సంఘం నాయకులు పాలవలస రామానాయుడు,పిట్టరమణ,వండాన కూర్మారావు,ముళ్ల దుర్గారావు,టి చిన్నామనాయుడులు ఉన్నారు.

## క్రీడలలో ప్రతీ ఒక్కరూ రాణించాలి : ఎమ్మెల్యే కడుబండి




**శృంగవరపుకోట, డిసెంబర్ 20 ప్రభాతవార్త :**

ప్రతీ ఒక్కరూ క్రీడలలో రాణించాలని ఎమ్మెల్యే కడుబండి శ్రీనువాసరావు తెలిపారు. మంగళవారం ఎస్.కోటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పుట్టినరోజు వేడుకలలో బాగంగా ఎస్.కోట నియోజకవర్గ వాలీబాల్ పోటీలను నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే కడుబండి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ క్రీడలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చదువుతో పాటు క్రీడలలో కూడా పాల్గొనాలని తెలిపారు. ఎస్ కోట నియోజకవర్గ వైసీపీ పరిశీలకులు మాజీ ఎమ్మెల్యే తైనాల విజయకుమార్ మాట్లాడుతూ సీఎం జగన్ పుట్టినరోజు వేడుకలును దృష్టిలో పెట్టుకుని క్రీడా పోటీలు నిర్వహించడం హర్షనీయమన్నారు. మాజీ ఎమ్మెల్యే శోభా హైమావతి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ విద్య, క్రీడలకు సమానమైన ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఈసందర్భంగా జరిగిన వాలీబాల్ పోటీలలో కొత్తవలస మండలం జట్టు ప్రధమ స్థానం, జామి మండలం ద్వితీయ స్థానం, ఎస్ కోట.మండలం తృతీయ స్థానం గెలుచుకున్నారు.గెలుపొందిన జట్లకు మెమొంటోలు తోపాటు ప్రధమ స్థానం జట్టుకు 3000వేల రూపాయలు, ద్వితీయ స్థానం2000,తృతీయ స్థానం1000 రూపాయలు నగదు బహుమతులును అందజేశారు. ఈకార్యక్రమంలో జామి ఎంపిపీ గొర్లె రవికుమార్, ఎస్ కోట వైస్ ఎంపిపీ పినిశెట్టి వెంకటరమణ, వైసీపీ నేతలు రెహ్మాన్, జగదీష్, బుగత వెంకటేశ్వరరావు, ఎస్.కోట వైస్ సర్పంచ్ మొపాడ కుమార్, పిడీలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్ విశ్వవిద్యాలయాల కబడ్డీ పోటీలకు నెల్లిమర్ల బాలికలు



**నెల్లిమర్ల, డిసెంబరు 20 ప్రభాతవార్త :**

చెన్నైలో ఈ నెల 21వ తేదీనుంచి జరుగునున్న దక్షిణ భారత అంతర్ విశ్వవిద్యాలయాల స్థాయి కబడ్డీ పోటీలకు నెల్లిమర్లకు చెందిన నలుగురు బాలికలు ఎంపికయినట్లు వారి కోచ్, స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల రిటైర్డు ఫిజికల్ డైరెక్టర్ బొమ్మన రామారావు చెప్పారు. నెల్లిమర్ల నగర పంచాయితీకి చెందిన తాడ్డి లావణ్య, సోమాదుల భాను, గుర్రాల దేవి, గుర్రాల భువన ఎంపికయినట్లు చెప్పారు. వీరు నలుగురు ఆంధ్ర యూనివర్శిటీ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని రామారావు వివరించారు. ఈ పోటీలు చెన్నైలోని అమేత్ యూనివర్శిటీలో జరుగునున్నాయన్నారు. పోటీలు నాలుగు రోజుల పాటు జరుగుతాయని తెలిపారు. దక్షిణ భారత స్థాయి పోటీలకు ఎంపికయిన నలుగురు క్రీడాకారిణులను జిల్లా కబడ్డీ అసోసియేషన అధ్యక్షుడు జి.ఈశ్వర్ కౌశిక్,కార్యదర్శి కాళ్ల సూరిబాబు, నెల్లిమర్ల కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షడు బోని సూర్యనారాయణ (నాయుడు), నగరపంచాయితీ పెద్దలు అభినందించారు.

## గడ్డి మందు త్రాగి యువకుడు మృతి



**పాచిపెంట, డిసెంబర్ 20 ప్రభాతవార్త :**

మండలంలో పాచిపెంట పంచాయతీలో గల మధురై గ్రామమైన గడివలస గ్రామానికి చెందిన, బెవర చక్రధర్ గడ్డి మందు తాగి చికిత్స పొందుతూ కేజీహెచ్‌లో మృతి చెందినట్లు ఎస్సై మావిడి వెంకటరమణ మంగళవారం విలేకరులకు తెలిపారు. పోలీసులు వివరాలు ప్రకారము గత నెల 30వ తేదీన దేవర చక్రధర్ మద్యం ప్రతిరోజు సేవిస్తున్నాడని భార్య మందలించిందని కోపంతో పొలంలో గడ్డి మందు త్రాగడం కుటుంబ సభ్యులు కే జి హెచ్ కి తరలించారు కేజీహెచ్ లో చికిత్స పొందుతూ ఈరోజు మృతి చెందినట్లు భార్య పార్వతి ఫిర్యాదు చేసిన మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## నియోజకవర్గంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే




**బొబ్బిలి,డిసెంబర్ 20 ప్రభాతవార్త :**

నియోజవర్గంలో శంబంగి వెంకట చినప్పలనాయుడు ఆద్వర్యంలో బొబ్బిలి మున్సిపాలటీలో 10వ సచివాలయం పరిదిలో గల 20వార్డు మంగళవారం గడప గడపకు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గడపగడపకు వెల్లి అబివృద్ధిపధకాలపై ప్రజలకు తెలియజేసారు. ఈయనతో పాటు చైర్మన్ సావువెంకట మురళకృష్ణరావు, శంబంగి వేణు గోపాలనాయుడు, వైస్ చైర్మన్ చెలికాని మురళీకృష్ణ, బుడా చైర్మన్ ప్రతినిధి ఇంటి గోపాలరావు, ఇన్‌చార్జి సుంకరపల్లివాసంతి,తదిరులు పాల్గొన్నారు. రామభద్రపురంలో కొండపాలవలస గ్రామంలో ఆయన గడపగడపకు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిపి చొక్కాపు లక్ష్మణరావు, శంబంగి వేణుగోపాలనాయుడు, జెడ్పీటీసి ప్రతినిధి అప్పి కొండ నిర్మాల తదితరులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన రెడ్డి జమ్మదినం పురస్కరించుకొని రామభద్రపురం గ్రామంలో క్రీడా పోటీలు నిర్వహించారు. ఈపోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేసారు.

## ప్రతీ విద్యార్ధి ఉన్నత స్ధాయికి ఎదగాలి

– జిల్లా కలెక్టర్ సూర్యకుమారి



**శృంగవరపుకోట, డిసెంబర్ 20 ప్రభాతవార్త :**

ప్రతీవిద్యార్ధి చదువులో ఉన్నతస్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ సూర్యకుమారి తెలిపారు. మంగళవారం మండలం లోని కిల్తంపాలెం నవోదయ పాఠశాలలో మేనేజ్ మెంట్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో కలెక్టర్ సూర్యకుమారి పాల్గొని మాట్లాడుతూ విధ్యార్దులును చదువులో ఉన్నతస్థాయికి ఎదిగేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. విధ్యారంగంలో ప్రస్తుతం పోటీ తత్వం పెరిగిందని అందువలన విద్యార్థులు తమ ప్రతిభను నిరూపించు కోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ రమణకుమారి ,తాటిపూడి కళాశాల ప్రిన్సిపాల్ శారదా బాయ్ , పాఠశాల ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు పర్యటన విజయవంతం చేయాలి



**సంతకవిటి, డిసెంబర్ 20 ప్రభాతవార్త :**

మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఈనెల 22వ తేదీన రాజా నియోజక వర్గంలో రోడ్‌షో కార్యక్రమానికి వస్తుందని పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని కోరుతూ తెలుగు యువత ఆధ్వర్యంలో విస్తృత ప్రచారాన్ని గ్రామాల్లో నిర్వహించారు అందులో భాగంగా మంగళవారం మేడమెత్తి కావలి వాల్తేరు మల్లయ్య పేట రామారావు తదితర గ్రామాల్లో తెలుగు యువత ఆధ్వర్యంలో ఈ కార్య క్రమం నిర్వహించారు అంతే కాకుండా చంద్రబాబు నాయుడు రోడ్ షో ఉన్నందున ప్రజలు కార్య కర్తలు నాయకులు తరలి రావాలని పిలుపునిచ్చారు గించార్జ్ ఓనర్ మురళీమోహన్ రావు ఆధ్వర్యంలో ఈ సభను విజయవంతం చేయాలని ఈసారి ఈ సందర్భంగా రాష్ట్ర టిడిపి ఆర్గనైజేషన్ టిడిపి నాయకులు మాజీ తూర్పు కాపు కార్పొరేషన్ చైర్మన్ ఆధ్వర్యంలో అన్ని గ్రామాల్లో విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు తదితరులు పాల్గొన్నారు.

## 22న రాజాంలో చంద్రబాబు పర్యటన



**వంగర, డిసెంబర్ 20 ప్రభాతవార్త :**

జాతీయ అధ్యక్షులు లినారా చంద్రబాబు నాయుడు ఈనెల 22న రాజాం పర్యటనకు విచ్చేయుచున్న సందర్భంగా వంగర మాజీ ఎంపీపీ, జెడ్పీటీసీ సభ్యులు బొత్స వాసు దేవర నాయుడు కింజంగి, మరువాడ గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులుతో మాట్లాడుతూ పెద్ద మొత్తంలో జన సమీకరణ జరిపి మన నాయకుడు నారా చంద్రబాబు నాయుడు రాజాంలో సాయంత్రం 3 గంటలకు తల పెట్టిన 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' అనే కార్యక్రమంను జయప్రదం చేయవలసిందిగా సభా ముఖంగా ఆయాగ్రామాల్లో నాయకులు, కార్యకర్తలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బలిజ రెడ్డి నరిసింగ రావు, వేమిరెడ్డి తిరుపతి రావు, రామారావు, సింగిరెడ్డి జనార్దన్‌నాయుడు, గంట వెంకటనాయుడు, చింత సత్యం, గాడి శ్రీను, కార్యకర్తలు, అభిమానులు, పెద్దలు పాల్గొన్నారు.

## అగ్ని బాధితులకు ఆర్థికసాయం

సంతబొమ్మాళి, డిసెంబర్ 20 ప్రభాతవార్త



మండలంలోని దండుగోపాలపురం గ్రామం మాలిగాం లచ్చయ్య కుటుంబానికి వైసిపి నాయకులు మంగళవారం ఆర్థికసాయం అందించారు. ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో లచ్చయ్య ఇల్లు, కుమ్మరిశాల కాలి బూడిద అయిన విషయం తెల్సిందే. ఈ మేరకు జెడ్పీటిసి పాల వసంతరెడ్డి ఆధ్వర్యంలో ఎంపిపి ప్రతినిధి మేరుగు అప్పారావు, పిఎసిఎస్ అధ్యక్షులు కెల్లి జగన్నాయకులు, వైస్ ఎంపిపి ప్రతినిధులు పొందల రామకృష్ణ, మండల కన్వీనర్ కోత సతీష్‌లతో పలువురు వైసిపి నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే 7వేల రూపాయలు నగదు, నిత్యావసర సరుకులు అందించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సూరాడ వెంకటేష్, సూరాడ రాజారావు,పరపటి శ్రీనివాస్‌రెడ్డి, మోడీ భాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సంతబొమ్మాళిలో క్రీడా పోటీలు

సంతబొమ్మాళి, డిసెంబర్ 20 ప్రభాతవార్త



మండల కేంద్రం సంతబొమ్మాళిలో మంగళవారం క్రీడాపోటీలు నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ముందుగా పలు క్రీడాపోటీలు నిర్వహించారు. సంతబొమ్మాళి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో కబడ్డీ, మ్యూజికల్ చైర్, వ్యాసరచన, డిబేట్, ఆటలు పోటీలు వైసిపి నాయకులు ప్రారంభించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బుధవారం జరగనున్న సిఎం జన్మదిన వేడుకల్లో బహుమతులు అందించనున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి పాల వసంతరెడ్డి, ఎంపిపి ప్రతినిధి మేరుగు అప్పారావు, పిఎసిఎస్ అధ్యక్షులు కెల్లి జగన్నాయకులు (గోవింద్), మండల పార్టీ కన్వీనర్ కోత సతీష్, వైస్ ఎంపిపి ప్రతినిధులు పొందల రామకృష్ణ, నక్క భీమారావు, సంతబొమ్మాళి సర్పంచ్ కళింగపట్నం లక్ష్మి, వైసిపి నాయకులు బుడ్డ మోహన్‌రెడ్డి, పి.శ్రీనివాస్‌రెడ్డి, దూబ వేణు, శిమ్మసోమేష్, సూరాడ వెంకటేష్, వీరాస్వామి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## డప్పు కళాకారులకు రూ.15వేలు ఆర్థికసహాయం అందించిన ఎంజీఆర్

కొత్తూరు, డిసెంబర్ 20 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండల కేంద్రంలో గల రామాలయంలో మంగళవారం జరిగిన పాతపట్నం నియోజకవర్గ దళిత డప్పు కళాకారుల రెండవ జిల్లా మహాసభ కార్యక్రమానికి ప్రముఖ సామాజికవేత్త తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మామిడి గోవిందరావు, కొత్తూరు మండలం ఎంజీఆర్ యువసేన సభ్యుల ద్వారా దళిత డప్పు కళాకారులకు రూ.15వేలు రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వంబరవిల్లి ప్రతాప్‌కుమార్, పిండి రామారావు, యర్లంకి తిరుపతిరావు, కుంచాడ సంతోష్‌కుమార్, గణేష్, జగజ్జీవనరామ్ మరియు కొత్తూరు మండలం ఎంజీఆర్ యువసేన సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నా

## గూనభద్ర ఆర్‌అండ్ఆర్ కాలనీలో కొత్త పనులు గుర్తింపు

కొత్తూరు, డిసెంబర్ 20 ప్రభాతవార్త



కొత్తూరు మండలం గూనభద్ర ఆర్‌అండ్ఆర్ కాలనీ పంచాయతీ పరిధిలోని పలు గ్రామాల్లో మంగళవారం స్థానిక సర్పంచ్ పెదకోట సాధుబాబు ఆధ్వర్యంలో జాతీయ ఉపాధిహామీ పథకంలో భాగంగా పంచాయతీ ఏర్పాటై మొదటిసారిగా 2023-24 సంవత్సరానికి గాను కొత్తపనులు గుర్తించడం జరిగింది. ప్రధానంగా కాలువల పూడికతీత కాలువలకు ఇరువైపులా రాయి పేర్చడం, మూడు చెరువులు, చెక్‌డ్యాం రిపేర్‌లు తదితర పనులు గుర్తించినట్లు స్థానిక సర్పంచ్ సర్పంచ్ పెదకోట సాధుబాబు విలేకర్లకు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ,ఉపాధి హామీ ఈసీ, టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్లు, బర్రి ఆనందరావు, గవర చిరంజీవులు, బర్రి ధనుంజయరావు తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు

ఆమదాలవలస, డిసెంబర్ 20 ప్రభాతవార్త



ఆమదాలవలస ముగ్గుల పోటీ విజేతలకు గ్రామసంఘాల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు స్థానిక సర్పంచ్‌ల ఆధ్వర్యంలో అందించినట్లు వైఎస్సార్ క్రాంతిపథం అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. గ్రామస్థాయిలో విజేతలు అందరిని మండలస్థాయి పోటీలకు ఆహ్వానించినట్లు ఆయన తెలిపారు. మండల స్థాయి విజేతలను గుర్తించి ఆమదాలవలస ప్రభుత్వ కాలేజీ గ్రౌండ్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన నియోజకవర్గస్థాయి ముగ్గుల పోటీలు, పాటలపోటీలు, మ్యూజికల్ చైర్స్ తదితర పోటీల్లో పాల్గొని స్పీకర్ చేతుల మీదుగా బహుమతులు అందుకోనున్నట్లు తెలిపారు. వంజంగి సచివాలయం పరిధిలో ఏర్పాటు చేసిన పోటీలలో విజేతలకు వంజంగి సర్పంచ్ బెండి సత్యవతి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్జిగా హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు వ్యవహరించినట్లు తెలిపారు.

## కంచిలి తహశీల్దార్‌పై ఆగ్రహించిన ఎమ్మెల్యే

కంచిలి, డిసెంబర్ 20 ప్రభాతవార్త



మండలం మండపల్లి పంచాయతీ పరిధిలో గల కొండలో అక్రమ కంకర తవ్వకాలు జరుగుతున్న విషయాన్ని కంచిలి తెలుగుదేశం పార్టీ నాయకులు ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్‌కు తెలియజేయడంతో ఆయన మంగళవారం మండపల్లి కొండలను పరిశీలించారు. అనంతరం వాస్తవాన్ని గ్రహించి తహశీల్దార్‌కు కంకర తవ్వకాలపై ఫోన్ చేయగా పొంతన లేని సమాధానం ఇవ్వడంతో ఎమ్మెల్యే ఆగ్రహించారు. బహిరంగంగా కంకర తవ్వకాలు జరిగినట్లు ఫిర్యాదు చేసినా తమకేమీ సంబంధం లేనట్లు రెవెన్యూ అధికారులు వ్యవహరిస్తుండడంతో ఎమ్మెల్యే తహశీల్దార్‌పై ఒకింత ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు కంకర అక్రమదారులకు ఎందుకు వత్తాసు పలుకుతున్నారో తెలియడం లేదని అన్నారు. ఎమ్మెల్యేతో పాటు శ్రీరాంపురం మాజీ సర్పంచ్ మాదిన రామారావు, ఎస్సీ రాష్ట్ర కార్యదర్శి మర్రిపాటి పూర్ణ, బొడ్డ హరిబాబు, బుడ్డపు కామేష్‌రెడ్డి, వాసాల రమేష్, బొడ్డ రాంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ కోసం ఆసరా లబ్ధిదారులు జాబితా సిద్ధం చేయాలి

ఇచ్ఛాపురం, డిసెంబర్ 20 ప్రభాతవార్త



త్వరలోనే జగనన్న రుణమాఫీ వైఎస్సార్ ఆసరా 3వ విడత అమలవుతున్న నేపథ్యంలో స్వయంశక్తి సంఘాల సభ్యుల అర్హుల జాబితా సిద్ధం చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి కోరారు. 12వ వార్డు తులసమ్మ, సత్యజ్యోతి, 18వ వార్డు శ్రీరామ, భాగ్యలక్ష్మి సంఘాలతో పట్టణ మెప్మా ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మిషన్ మేనేజర్ జానకిరామారావు, సిఓ బాలరాజు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు అవగాహన కల్పించాలి

ఇచ్ఛాపురం, డిసెంబర్ 20 ప్రభాతవార్త

బాల్య వివాహాల నిర్మూలను విద్యార్థులు అవగాహన కల్పించాలని ప్రిన్సిపాల్ రాబిన్‌కుమార్‌పాడి చెప్పారు. రత్తకన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో 20వ వార్డు కొండపోలమ్మ కాలనీలో బాల్య వివాహాల నిర్మూలనపై ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. విద్యార్థులు నిరక్షరాస్యులను చైతన్యపర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, సీతమ్మ, సంతోష్‌కుమార్, లోకేష్, రాధా, దేవరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రరాష్ట్రానికి ఇదేం ఖర్మ

కంచిలి,డిసెంబర్ 20 ప్రభాతవార్త



మూడున్నర సంవత్సరాలుగా ఆంధ్రరాష్ట్ర పరిపాలన సజావుగా సాగడం లేదని ఆంధ్రరాష్ట్రానికి ఇదేం ఖర్మ అని ఎమ్మెల్యే అశోక్ అన్నారు. మంగళవారం కంచిలి మండలం తలతంపర గ్రామంలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో ఇంటింటికి తిరిగి రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలకు ప్రజలకు తెలియజేస్తూ ఇసుక మాఫియా, భూమాఫియా, అలాగే సమస్యలపై ప్రజలకు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపురం మాజీ సర్పంచ్ మాదిన రామారావు, ఎస్సీ రాష్ట్ర కార్యదర్శి మర్రిపాటి పూర్ణ, బొడ్డ హరిబాబు, బుడ్డపు కామేష్‌రెడ్డి, వాసాల రమేష్, బొడ్డ రాంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్ జన్మదినం కోసం మొక్కలు నాటిన రామారావు

కంచిలి,డిసెంబర్ 20 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ముందురోజు మొక్కలను రాష్ట్ర గ్రీనింగ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ నర్తు రామారావు మొక్కలు నాటారు. అనంతరం రాధా కృష్ణ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఇప్పిలి కృష్ణారావు, నర్తు చామంతి, అజయ్‌కుమార్, సాలిన లక్ష్మణమూర్తి, జోగారావు, తదితరులు పాల్గొన్నారు.

## భూసర్వే పథకం ద్వారా రైతులకు మేలు

కోటబొమ్మాళి, డిసెంబర్ 20 ప్రభాతవార్త



వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్షణ పథకం ద్వారా రైతులకు ఎంతో మేలని ఎంపిపి రోణంకి మల్లేశ్వరరావు, జెడ్పీటిసిసభ్యులు దుబ్బ వెంకటరావులు అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకల్లో భాగంగా మంగళవారం మండలంలోని జర్జంగి పంచాయతీ పరిధి గుంజులోవ గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వంద సంవత్సరాల క్రితం బ్రిటిష్‌వారు భూరీసర్వే చేయించగా ఇప్పుడు మన ముఖ్యమంత్రి హయాంలో భూరీసర్వే కార్యక్రమం జరిగిందని ఫలితంగా రైతులకు శాశ్వత భూహక్కు పత్రాలు అందుతాయని వారు అన్నారు. అనంతరం 206 మంది లబ్ధిదారులకు భూహక్కు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలోసీనియర్ నాయకులు అన్నెపు రామారావు, మండల పార్టీ అధ్యక్షులు హేమసుందరరాజు, మండల బూత్‌కమిటీ ఇన్‌చార్జ్ ఎస్.వినోద్, నేతింటి సింహాచలం, పేడాడ వెంకటరావు, మెండ తాతయ్య, గురువెల్లి సూర్యప్రకాష్, కమ్మకట్టు శ్రీనివాస్‌రెడ్డి, హనుమంతు గోవిందరావు, పంకు రాము, పిట్ట శ్రీనివాస్, దుద్ది చిరంజీవి, మెట్ట సింహచలం, మూల అప్పన్న, దాట్ల లింగమూర్తి, హనుమంతు తేజ, ఎన్ఆర్ఇజిఎస్ ఇంజనీరింగ్ అధికారి హరిప్రసాద్, ఎఫ్ఆర్ఓ సోమేశ్వరరావు, సచివాలయ సిబ్బంది, మహిళలు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## ట్రైసైకిల్ పంపిణీ చేసిన ఎంపీపీ ప్రతినిధి

సంతబొమ్మాళి, డిసెంబర్ 20 ప్రభాతవార్త



మండలంలోని బోరుభద్ర గ్రామానికి చెందిన చింతాడ భానుమతి అనే వికలాంగురాలుకి మంగళవారం ఎంపీపీ ప్రతినిధి మేరుగు అప్పారావు ట్రైసైకిల్ పంపిణీ చేశారు. డిగ్రీ చదువుతున్న భానుమతి మోటార్ ట్రైసైకిల్ కోసం ధరఖాస్తు చేసుకోగా డ్రైవింగ్ లైసెన్స్ లేకపోవడంతో సాధారణ సైకిల్ మంజూరైంది. ఈ మేరకు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఉమాసుందరి, నాగరాజు, అప్పన్న ఉన్నారు.

## గుండెసమస్య చిన్నారికి ఆర్థికసాయం

సంతబొమ్మాళి, డిసెంబర్ 20 ప్రభాతవార్త



హృదయ సంబంధిత వ్యాధితో బాధ పడుతున్న ఓ చిన్నారికి సంతబొమ్మాళి యువజనసేవా సమితి సభ్యులు 10వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. నరసన్నపేట బొడ్డవలస వీధికి చెందిన తోట జయలక్ష్మి కూతురు హిమ రాజేశ్వరి చిన్న వయస్సులోనే గుండె సమస్యతో శ్రీకాకుళం కిమ్స్‌లో చికిత్స పొందినప్పటికీ ఫలితం లేకపోవడంతో వైజాగ్‌లో ఓమ్ని ఆసుపత్రిలో మెరుగైన చికిత్స కోసం చేర్చారు. అయితే ఈ గుండె సమస్యకు ఆరోగ్యశ్రీ వర్తించదని, గుండె ఆపరేషన్‌కు రూ.4లక్షల వరకు ఖర్చు అవుతుందని డాక్టర్లు చెప్పడంతో ఆ పేదింటి కుటుంబంలో హృదయవేదన మొదలైంది. భార్యాభర్తలు కూలిపనులకు వెళితే గాని పూట గడవని పరిస్థితి. అటువంటి కుటుంబంలో చిన్నారి హిమరాజేశ్వరికి గుండె సమస్య ఉందని వైద్యులు తెల్పడంతో దిక్కు తోచని స్థితిలో పడ్డారు. వైద్యానికి డబ్బులు లేక చిన్నారి తల్లిదండ్రులు కన్నీరు అవుతున్న విషయం తెలుసుకున్న సంతబొమ్మాళి యువజన సేవా సంఘం ప్రతినిధి అట్టాడ సాయికుమార్ తన స్నేహితుల సహాయంతో కొంత సొమ్మును పోగుచేసి చిన్నారి హాస్పిటల్ ఖర్చు నిమిత్తం వైజాగ్‌లో ఉన్న హాస్పిటల్‌కి వెళ్లి చిన్నారి తల్లికి ఆర్థిక సాయం కింద 10వేలు రూపాయలు అందించారు. అలాగే దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలు, వివేక్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన పిల్లలకు వస్త్రసాల పంపిణీ

సోంపేట, డిసెంబర్ 20 ప్రభాతవార్త

సోంపేట మండలం కొత్తబాతుపురం గ్రామానికి చెందిన నిరుపేద గిరిజన పిల్లలకు సంఘ సేవకురాలు జిల్లా చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం మహిళ ప్రతినిధి సీపాన గుణవతి వస్త్రదానం చేశారు. గ్రామంలో ఉన్న సవర తెగకు చెందిన గిరిజనులు పడుతున్న ఇబ్బందులను తెలుసుకున్న ఆమె ఆ గ్రామానికి వెళ్లి బట్టల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు వంద మందికి పైగా నిరుపేద గిరిజనులు మహిళలు, పిల్లలు, వృద్ధులు పాల్గొన్నారు. బాలలకు పుస్తకాలు,పెన్నులు, చాక్లెట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా గుణవతి గ్రామాన్ని సందర్శించి అంగన్వాడీల ద్వారా పిల్లలకు, గర్భిణీలకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం పాఠశాలలో గిరిజన విద్యార్థుల విద్యాబోధన కోసం ప్రజలను అడిగి తెలుసుకున్నారు.

## టెన్త్ విద్యార్థులకి అనుగుణంగా మెటీరియల్ సిద్ధం చేయాలి

బూర్జ, డిసెంబర్ 20 ప్రభాతవార్త

మారిన సరికొత్త ప్రశ్నపత్రం సరళిలో భాగంగా 10వ తరగతి విద్యార్థులకు అనుగుణంగా స్టడీ అవర్ మెటీరియల్ తయారు చేయాలని ఎపి సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ సమన్వయకర్త జి.గ్రెస్ అన్నారు. మంగళవారం కొల్లివలస డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బాలుర తెలుగు, ఇంగ్లీష్, హిందీ, సాంఘికశాస్త్రం ఉపాధ్యాయులకు నూతన విద్య విధానం 10వ తరగతి పరీక్షల ఓరియంటేషన్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మారుతున్న విద్యావిధానంతో మనం కూడా మారాలని ఆదేశించారు. శతశాతం ఉత్తీర్ణత సాధించాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఆమెతోపాటు కొల్లివలస ప్రిన్సిపాల్ నూకరామకృష్ణ, 9 గురుకుల పాఠశాలల నుంచి 32 మంది ప్రధానాచార్యులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తోటవాడ వెల్ఫేర్ అసిస్టెంట్‌పై విచారణ

బూర్జ, డిసెంబర్ 20 ప్రభాతవార్త

మండలంలోని తోటవాడ సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ ముద్దాడ రమేష్‌బాబుపై మంగళవారం తోటవాడ సచివాలయంలో స్థానిక సర్పంచ్ ఆనంద్ సమక్షంలో శ్రీకాకుళం జిల్లా ఎఎస్‌డబ్ల్యుఓ సుజాత విచారణ చేశారు. జగనన్న చేయూత, పింఛన్లు వంటి పథకాలు అర్హత ఉన్నా తమకు అందజేయలేదని, లంచాలు వసూలుపై బాధితులు, స్థానికులు, వాలంటీర్లు జిల్లా కలెక్టర్‌కు, స్పందనకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గ్రామపెద్దలు, వాలంటీర్లు, సిబ్బంది, ఫిర్యాదుదారులు, పంచాయతీ కార్యదర్శి సమక్షంలో ఆమె వెల్ఫేర్ అసిస్టెంట్ చేసిన అవినీతిపై ఆరా తీశారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశార

## నిరుపేదల పొట్ట కొడుతున్న ప్రభుత్వం

కవిటి, డిసెంబర్ 20 ప్రభాతవార్త

నిరుపేదల పొట్ట కొడుతుంది ప్రస్తుత ప్రభుత్వమంటూ మాజీ జెడ్పీటిసి బెందాళం రమేష్ వ్యంగ్యంగా దుయ్యబట్టారు. ఈ మేరకు మంగళవారం నాడు కవిటి మండలం దూగానపుట్టుగ గ్రామంలో ఇదేంఖర్మ అంటూ తెలుగుదేశం ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం చేపట్టింది. ఈ సందర్భంగా మాజీ జెడ్పీటిసి బెందాళం రమేష్ ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకుని సమస్యలపై ఏకరువు పెట్టారు. త్వరలోనే తెలుగుదేం ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని మీ సమస్యలకు పూర్తి పరిష్కారం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి పొందల కృష్ణారావు,మాజీ మండల కోప్షన్ బాసుదేవ్‌రౌళో, ఎంపిటిసి ప్రతినిధి సంతోష్ పట్నాయక్, మాజీ జెడ్పీటిసి బార్ల చిన్నబాబు, మండల పార్టీ అధ్యక్షులు మణిచంద్ర ప్రకాష్‌తో పాటు పలువురు దేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.


## లక్ష్మమ్మకు అన్నపూర్ణమ్మ అమృత హస్తం

కవిటి, డిసెంబర్ 20 ప్రభాతవార్త

మండలం కుసుంపురం పంచాయతీ ఉసిరిపుట్టుగ గ్రామానికి చెందిన ఉసిరి లక్ష్మమ్మకు అన్నపూర్ణ అమృతహస్తం ఈ నెల వరించింది. కుసుంపురం గ్రామానికి చెందిన మాతృమూర్తి యువజనసంఘం ఆధ్వర్యంలో ప్రతి నెల నిరుపేదలకు అన్నపూర్ణ అమృతహస్తం అందిస్తుంటారు. అందులో భాగంగా ఈ నెల ఉసిరిపుట్టుగ గ్రామానికి చెందిన నిరుపేదరాలు ఉసిరి లక్ష్మమ్మకు ఒక నెలకు సరిపడే నిత్యావసర వస్తువులు అందించి తమ ఉదారతను చాటారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నాగేశ్వరరావు, కార్యదర్శి సురేష్, సభ్యులు చలపతి, రమేష్, రామకృష్ణలు తోపాటు పలువురు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## సంరక్షించు షార్ట్ ఫిలింకు పాతపట్నం మోడల్‌స్కూల్‌కు అవార్డు

పాతపట్నం, డిసెంబర్ 20 ప్రభాతవార్త



సంరక్షించు షార్ట్ ఫిలింకు పాతపట్నం మోడల్ స్కూల్‌కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవార్డు అందుకుంది. ఆంధ్రరాష్ట్ర శక్తి పరిషత్ మిషన్ విభాగం ఎనర్జీ వీక్ సెలబ్రేషన్స్ రాష్ట్ర వ్యాప్తంగా షార్ట్ ఫిలిం పోటీలు నిర్వహించగా అనేక జిల్లాలకు చెందిన ఆయా విద్యా సంస్థలు పాల్గొన్నప్పటికీ పాతపట్నం మోడల్ స్కూల్ 9వ తరగతికి చెందిన విద్యార్థులు సైన్స్ ఎగ్జిబిషన్‌లో రాష్ట్రంలో మొదటి స్థానం సంపాదించారు. రాష్ట్ర ఇందనశాఖ ప్రధాన కార్యదర్శి విజయానంద్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. స్కూల్ తరపున బోటనీ లెక్చరర్ బి.అప్పలరాజు 9వ తరగతి విద్యార్థులు అవార్డు అందుకోవడం పట్ల ప్రధానోపాధ్యాయులు కె.కన్యాకుమారి, ప్రిన్సిపాల్ రత్నకుమారి, వైస్‌ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులుకు అభినందించారు.

## సమగ్రమైన ఆరోగ్య బీమా పరిష్కారాలకి ఎస్ఎల్ఎఫ్ కృషి

బలగ, డిసెంబర్ 20 ప్రభాతవార్త

సమగ్రమైన ఆరోగ్య బీమా పరిష్కారాలకి ఆర్థిక సేవల కంపెనీలలో ఒకటైన సుందరం ఫైనాన్స్ లిమిటెడ్ దేశంలో సుప్రసిద్ధ స్పెషలైజ్డ్ ఆరోగ్యబీమా సంస్థలలో ఒకటైన కేర్ హెల్త్ ఇన్సురెన్స్ నేడు కార్పోరేట్ ఏజెన్సీ ఒప్పందం చేసుకున్నాయి. ఈ కార్యక్రమంలో సుందరం ఫైనాన్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ రాజీవ్ లోచన్, కేర్ హెల్త్ ఇన్సురెన్స్ మేనేజింగ్ డైరెక్టర్ అనూజ్ గులాటీ పాల్గొన్నారు. ఈ భాగస్వామ్యంతో సుందరం ఫైనాన్స్ ఇప్పుడు కేర్ హెల్త్ యొక్క స్పెషలైజ్డ్ వినూత్నమైన శ్రేణి ఆరోగ్య బీమా పరిష్కారాలను తమ లాయల్ వృద్ధి చెందుతున్న వినియోగదారులకు అందించనుందని వారు ఈ సందర్భంగా చెప్పారు. ఈ ఉత్పత్తులను రిటైల్ సుందరం ఫైనాన్స్ యొక్క వినియోగదారుల గ్రూప్ విభాగాలకు అందించనున్నామన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



## చంద్రబాబునాయుడు పర్యటనను విజయవంతం చేయాలంటూ కలమట పిలుపు

కొత్తూరు, డిసెంబర్ 20 ప్రభాతవార్త



ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా రాజాం నియోజకవర్గంలో ఈ నెల 22 గురువారం నాడు జరగనున్న ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ అధినేత ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విచ్చేయుచున్న సంగతి అందిరికీ తెల్సిందే. ఈ మేరకు మండల కేంద్రమైన కొత్తూరు కలమట కాంప్లెక్స్‌లో పాతపట్నం మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి మీడియా సమావేశం ఏర్పాటు చేసి నియోజకవర్గ ప్రజానీకానికి తెలుగుదేశం పార్టీ శ్రేణులకు నేతలకు కార్యకర్తలకు చంద్రబాబునాయుడు రాకను ఘనంగా స్వాగతించే క్రమంలో ప్రతి ఒక్కరూ పొందూరు చేరుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త అందుబాటులో ఉన్న వాహనాల్లో మధ్యాహ్నం 3 గంటలకు పొందూరు చేరుకుని పాతపట్నం నియోజకవర్గం తరపున మాజీ మంత్రి, దేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడుకు ఘన స్వాగతం పలుకుతూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మీడియా సమావేశం ద్వారా దేశం నేతలకు ప్రజలకు కలమట పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కలమట వెంట కర్లెమ్మ సర ్పంచ్ లోతుగెడ్డ భగవాన్‌దాస్‌నాయుడు, తెదేపా నేతలు సంతు, వాసు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపారుల మోసాలుకు అడ్డుకట్ట వేయండి

హిరమండలం, డిసెంబర్ 20 ప్రభాతవార్త



వినియోగదారులు చైతన్యంతోనే కొంత మంది వ్యాపారుల మోసాలుకు అడ్డుకట్ట వేయగలమని మండల వినియోగదారుల సంఘ అధ్యక్షులు అంధవరం వెంకట సురేష్ అన్నారు. మంగళవారం హిరమండలంలో వినియోగదారుల వారోత్సవాలు నిర్వహణలో భాగంగా విలేకరులతో ఆయన మాట్లాడుతూ వ్యాపారం చేసే వ్యాపారులు కల్తీ వస్తువులు విక్రయిస్తే సంబంధిత అధికారులుకు ఫిర్యాదు చేయాలని సూచించారు. వస్తువులు కొనేటప్పుడు బిల్లు తీసుకోవాలని వినియోగదారులకు నష్టం జరిగితే వినియోగదారుల ఫోరంను ఆశ్రయించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల మండల ఉపాధ్యక్షులు మీసాల రామకృష్ణ, కార్యదర్శి గొర్లె సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పనిదినాల కల్పనే ధ్యేయంగా పని చేయాలి

మెళియాపుట్టి, డిసెంబర్ 20 ప్రభాతవార్త



ప్రతి గ్రామ పంచాయతీలో వంద మందికి తగ్గకుండా ఉపాధిహామీ వేతనదారులను పనులు చేసే విధంగా ఉపాధి సిబ్బంది బాధ్యత వహించాలని టెక్కలి ఎపిడి మురళీకృష్ణ అన్నారు. మంగళవారం ఉపాధి సిబ్బందితో స్థానిక ఉపాధి కార్యాలయంలో సమీక్షించారు. నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని అన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో కూడా పనులు జరగాలన్నారు. పనికి ధరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరూ పనిలోకి రావాలని లేనియెడల ఆయా రోజులు వెనక్కి వెళ్లిపోవడం జరుగుతుందన్నారు. గ్రామ పంచాయతీల వారీగా పనితీరుపై జరుగుతున్న పనులపై ఆరా తీశారు. వ్యవసాయ పనులు చేస్తున్న గ్రామాల్లో ఖాళీగా ఉన్నవారికి పనులు కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో ఎపిఓ తెంబూరు రవి, ఇసి ఆదినారాయణరెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## మిల్లర్లదే హవా

గార, డిసెంబర్ 20 ప్రభాతవార్త

ప్రభుత్వం విధించిన విధి విధానాలతో రైతులకు పూర్తిగా అన్యాయం జరుగుతుంది. సచివాలయాల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తే రైతులకు రవాణా ఖర్చులు కూడా ఇస్తామని తెల్పడం మంచిదే గాని అది ఆచరణలో పూర్తి స్థాయిలో జరగడంలో చిన్నపాటి రైతులు తమ ధాన్యం అమ్మాలంటే గగనమే. నేరుగా మిల్లుకు 200 రూపాయల నుంచి 300 వరకు నష్టం కలుగుతుంది. దీంతో రైతులు బాగా నష్టపోతున్నారు. దీనిపై అధికారుల స్పందన కరువు. ప్రస్తుతం ప్రతి మిల్లరు ధాన్యంను తక్కువ ధరకు కొంటున్నారు. దీనిపై విజిలెన్స్ అధికారులు మిల్లర్లు ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేసిన ధాన్యం మిల్లులో ఉన్న స్టాకు పరిశీలిస్తే అసలు విషయం తెలుస్తుందని రైతులు అంటున్నారు.

## హిందుజా గ్రూప్ రూ.35వేల కోట్లు పెట్టుబడులు

ఎచ్చెర్ల, డిసెంబర్ 20 ప్రభాతవార

రాష్ట్రంలో 35 వేల కోట్ల రూపాయల పెట్టుబడులను హిందుజా గ్రూప్ పెట్టనుందని మహారాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి వెల్లడించారు. ఈ మేరకు ఆ రాష్ట్ర అధికారులు ఓ అవగాహ ఒప్పందం ఈ దిశగా రాష్ట్ర ప్రభుత్వంతో హిందుజా గ్రూప్ చేసుకున్నట్లు చెప్పారు. ఈఎంఓయును మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఎక్‌నాథ్ షిండే, హిందుజా గ్రూప్‌నకు చెందిన జీపి హిందుజా అశోక్ హిందుజా సమక్షంలో చేసుకున్నారన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులకు 11 రంగాలను ఈ గ్రూప్ గుర్తించిందని ఆ అధికారి వెల్లడించారు. ఆ రంగాల్లో మౌలిక సదుపాయాలు, బయోటెక్, విద్యుత్ వాహనాలు తయారీ, ఆరోగ్య రంగం కూడా ఉన్నాయన్నారు. ఈ సంవత్సరాంభంలో మహారాష్ట్ర నుంచి వేదాంత ఫాక్స్‌కాన్ సెమీ కండక్టర్ ప్లాంట్ సహా మరికొన్ని ఇతర భారీ ప్రాజెక్టులు ఇతర రాష్ట్రాలకు తరలిపోవడంతో ప్రభుత్వం విమర్శలను ఎదుర్కొందని ఈ సమయంలో పెట్టుబడులు ఎంతో ఊరట నిచ్చే అంశమని చెప్పారు.

## లక్ష్మణ్‌కి ఘన సన్మానం

మందస, డిసెంబర్ 20 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి అప్పలరాజు నిండైన ఆశీస్సులతో నవంబర్ 30వ తేదీన వైఎస్సార్ హార్టికల్చర్ బోర్డ్ మెంబర్‌గా నామినేటెడ్ చేసిన బత్తిని లక్ష్మణ్‌కి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పోరేషన్ డైరెక్టర్ జుత్తు నీలకంఠం, కవిటి మండల పిఎసిఎస్ చైర్మన్ పులకల శ్రీరాములు ఆధ్వర్యంలో హరిపురం టౌన్‌లో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పెద్దలు మాట్లాడుతూ వైఎస్సార్ హార్టికల్చర్ యూనివర్శిటీలో నీకిచ్చిన బాధ్యతలని సక్రమంగా నిర్వర్తించి మన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంకి మంచి పేరు తీసుకుని రావాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గొరకల వసంతస్వామి, దుమ్ము లక్ష్మణ్, బచ్చల మధుసూధన, ఎలమంచిలి భాస్కరరావు, కుత్తుమ లోకనాథం, బొడ్డు చిన్నారావు, తెప్పల పోలయ్య పాల్గొన్నారు.

## ఉపాధి పనులు వేగవంతం చేయాలి

ఇచ్ఛాపురం, డిసెంబర్ 20 ప్రభాతవార్త



ఉపాధి హామీ పనులు వేగవంతం చేయాలని ఎంపిపి బోర పుష్ప అన్నారు. మండలం బొడ్డబడ గ్రామంలో ఉపాధిహామీ పథకం కింద చెరువు పనులను ప్రారంభించారు. జాబ్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి పని కల్పించాలని పని ప్రదేశం వద్ద మౌళిక వసతి కల్పించాలని, కొత్తగా పనులు గుర్తించేందుకు గ్రామసభలు ఏర్పాటు చేసి ప్రణాళికలు తయారు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కారంగి మోహనరావు, కొళిగాం సర్పంచ్ సంతోష్ మండలో తదితరులు పాల్గొన్నారు.

## 6వ వార్డులో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్

ఇచ్ఛాపురం, డిసెంబర్ 20 ప్రభాతవార



మున్సిపాలిటీ పరిధి 6వ వార్డులో శనిటేషన్ స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. వార్డు కౌన్సిలర్ ప్రతినిధి పరపటి కోటేశ్వరరావురెడ్డి, కమిషనర్ ఎన్.రమేష్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉపేంద్ర దృష్టికి తీసుకువెళ్లి శానిటేషన్ సిబ్బందితో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు. చలికాలం దోమల బెడద అధికంగా ఉండడంతో వార్డులో ఉన్న అన్ని వీధి కాలువల్లో దోమల మందు మరియు పురుగు మందు రసాయనాలు పిచికారి చేయించారు.

## వివో తన నాలుగో ఎడిషన్ స్విచ్ ఆఫ్‌తో సంబంధాలలో తిరిగి ఆనందం

అరసవిల్లి, డిసెంబర్ 20 ప్రభాతవార్త

పని, సమాచార మార్పిడి నుంచి వినోదం వరకు మొదలైన ఏదైనా ప్రతిదానికి, స్మార్ట్‌ఫోన్‌లు మన దైనందిన జీవితంలో అంతర్భాగంగా మారాయి. అయినప్పటికీ పెరుగుతున్న ఈ ప్రాముఖ్యతతో అధిక స్మార్ట్‌ఫోన్ వినియోగం జీవిత భాగస్వాములతో సహా సంబంధాలపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. ఈ ఆలోచనపై చర్చిస్తూ వినూత్నమైన గ్లోబల్ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ వివో ఈ రోజు స్విచ్ ఆఫ్ ప్రచారం నాల్గవ ఎడిషన్‌ను ఆలోచింపజేసే వీడియోతో పరిచయం చేసింది. స్మార్ట్ ఫోన్‌ల వ్యాప్తి మితిమీరిన వినియోగం నేపథ్యంలో వైవాహిక సంబంధాల డైనమిక్స్‌పై అధ్యయనం దృష్టి సారిస్తుంది. ఎస్‌సిబి ఇండియా ద్వారా రూపొందించబడిన ఈ చిత్రం భావోద్వేగపరంగా ఆకర్షణీయకంగా ఉత్తేజపరిచే కథాంశాన్ని కలిగి ఉంది. ఇది ఒక భార్య తన అనారోగ్యం తెలియజేయడానికి తన పక్కన ఉన్న భర్తకు ఎలా ఈమెయిల్ రాయాలి అని చూపిస్తుంది. భర్త తన భార్యతో తన సంబంధంలో పూర్తిగా పాల్గొనడానికి తన స్మార్ట్‌ఫోన్‌ను స్విచ్ ఆఫ్ చేయాల్సిన అవసరం ఉందని, సంబంధంలో తన మానసిక లేకపోవడంపై తెలుసుకుంటాడు.

